## దుద్యాల్ మండలంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**దుద్యాల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండలవ్యాప్తంగా స్వాతంత్ర్యదినోత్సవవేడుకలను ఘనంగానిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాల్లో జాతీయజెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల సేవలను స్మరించుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిషన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో జైపాల్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీశైలం, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఈఓ శంకర్ జాతీయజెండాను ఆవిష్కరించారు. హకీంపేట్ పిహెచ్‌సిలో డాక్టర్ వందన రాజన్, దుద్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సంగీతవాణి, రైతువేదికలో ఏఈఓ సంతోష్ జెండా ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు, సిబ్బంది, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండలఅధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధపార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, అంగన్‌వాడీసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## గంజాయి మొక్క అక్రమ సాగు - ఒకరు అరెస్ట్

**మొయినాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
అక్రమంగా గంజాయిమొక్కను సాగుచేస్తున్న ఘటనలో మొయినాబాద్ పోలీసులు శనివారం కేసు నమోదుచేశారు. పోలీసులకథనం ప్రకారం.. మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని యెంకేపల్లి గ్రామంలోగల హృదయ ఫామ్‌హౌస్‌లో అక్రమంగా గంజాయిమొక్కను సాగుచేస్తున్న వ్యక్తిని అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. ఫామ్‌హౌస్‌లో తనిఖీలునిర్వహించగా గార్డెన్‌లో ఇతరమొక్కలమధ్య దాచిపెట్టి పెంచుతున్న సుమారు 15అడుగుల ఎత్తైన గంజాయిమొక్కను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడు బ్యానే కామి బహదూర్ అలియాస్ మోహన్ సింగ్ జైగాడి (47), ఫామ్‌హౌస్ గార్డెనర్, గంజాయివిత్తనాలను తీసుకువచ్చి సుమారు ఎనిమిదినెలలుగా రహస్యంగా సాగుచేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పండిన గంజాయిని విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ సాగు చేపట్టినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొక్కను కట్‌చేసి పరిశీలించగా 25 ముక్కలు–4.30 కిలోలు, 4 కాండం ముక్కలు–7.14కిలోలు, మొత్తం సుమారు 11.44కిలోల బరువు ఉన్నట్లు గుర్తించామని, ఈ మేర కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

## దేశప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చిన రోజు

-శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ప్రపంచచరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైనస్థానం ఉందని, రెండుశతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మనజాతి, స్వేచ్ఛావాయువులు పీల్చిన మహత్తరమైనరోజు ఆగస్టు 15 అని శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయజెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జాతిపిత మహాత్మాగాంధీ, పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, అమరవీరుడు భగత్‌సింగ్, ఉక్కుమనిషి సర్దార్ వల్లబ్‌భాయ్‌పటేల్ తదితర మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందని అన్నారు. మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలనుపరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనం నిర్మించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలుశాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్పీకర్ వ్యాఖ్యానించి సభికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా, అదనపు కలెక్టర్‌లు వెంకటచారి, శివశంకరప్రసాద్, డిపిఓ జయసుధ, మెప్మా పిడి రవికుమార్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, అడిషనల్ డిఆర్‌డిఓ సత్యయ్య, ఉద్యానవనశాఖ అధికారి సత్తార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సులభతరంగా రేషన్ పొందటానికి స్మార్ట్ రేషన్ కార్డులు

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి
-జిల్లాస్థాయిలో జరిగిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ



కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సులభతరంగా రేషన్ పొందటానికి మహిళల పేరు మీదనే (లబ్ధిదారులకు) స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా స్థాయిలో స్మార్ట్ రేషన్‌కార్డులు(డిజిటల్)ను జిల్లా కలెక్టర్ పలువురితో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాన్ని మొదలు పెట్టి సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందాలని, చేరువ కావాలన్న ఆలోచనతో ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపాల్టీలో ప్రజలు ఏ స్కీమ్‌లో లబ్ధి కోరుతున్నారనే విషయాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను రూపకల్పన చేయటం జరిగిందన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి లబ్ధి చేకూర్చటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు 1,39,622 కొత్త రేషన్‌కార్డుల ద్వారా 6కిలోల చొప్పున సన్నబియ్యం తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో సుమారు ప్రతి నెల 14నుంచి 15వేల టన్నుల సన్నబియ్యం ప్రజలకు అందిస్తున్నామన్నారు. రేషన్‌షాపుల ద్వారా ప్రజలకే కాకుండ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్‌లకు కామన్ డైట్ మెనూ పెట్టి సన్నబియ్యంతోటే పౌష్టికాహారాన్ని వండి విద్యార్థులకు అందించటం జరుగుతుందన్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం ఎపుడైనా దరఖాస్తుచేసుకోవచ్చని ఇది నిరంతరప్రక్రియ అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, టిజిఎల్‌డిఎ చైర్మన్ చరణ్‌కౌశిక్, మున్సిపాల్టీల చైర్మన్లు కె.శిరీషకృష్ణారెడ్డి, జాము రవి, శ్రీదేవి, కీసర ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, జిల్లా వివిధశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో జాతీయ జెండాకు అవమానం..

-హెచ్‌ఎం నిర్లక్ష్యంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు, ఎంఈఓకు వినతిపత్రం
-దారంతెగి నేలమీద పడిన జాతీయ పతాకం..



దారం తెగి కింద పడుతున్న జాతీయ పతాకం

**దౌల్తాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయజెండా ఆవిష్కరణ సందర్భంగా అపశృతి చోటుచేసుకుంది. హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సమయంలో దారం తెగిపోవడంతో జాతీయజెండా నేలమీద పడింది. దేశ పవిత్రదినం రోజున జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జాతీయపతాక ఆవిష్కరణలో హెచ్‌ఎం శ్రీహరిరెడ్డి అత్యంతనిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ పలువురు విద్యావేత్తలు, యువకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

**అధికారుల వివరణ:**
ఈ ఘటనపై హెచ్‌ఎం శ్రీహరిరెడ్డిని వివరణ కోరగా.. దారంతెగి కిందపడటం యాదృచ్ఛికంగా, అనుకోకుండా జరిగిన సంఘటన అని తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామిని సంప్రతించగా.. జరిగిన ఘటనపై పూర్తివివరాలను ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించినట్లు వెల్లడించారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ ఘటనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠంగా మారింది.

**పోలీస్ స్టేషనలో ఫిర్యాదు.. వినతిపత్రం అందజేత..**
భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని, తప్పుచేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల యువజన సంఘం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మండల ఎంఈఓకు వినతి పత్రం అందజేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువజనసంఘం అధ్యక్షుడు మహిపాల్, శేఖర్, భీమ్‌రెడ్డి, చందుగౌడ్, హనుమంతు, కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో ఉప్పొంగిన వేడుకలు

-అట్టహాసంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్యస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ రంగారెడ్డిజిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొంగరకలాన్‌లోని రంగారెడ్డిజిల్లా సమీకృతజిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో శనివారం జిల్లాయంత్రాంగం ఆధ్వర్యంలోనిర్వహించిన వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. జాతీయ పతాకాలు, దేశభక్తి నినాదాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. ఈవేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది మంత్రికి గౌరవవందనం సమర్పించారు. మంత్రి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, ప్రజలను కలుసుకుని స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ రంగాల్లో సాధిస్తున్న పురోగతిని వివరించారు. ప్రజలసంక్షేమం, మౌలికవసతుల అభివృద్ధి, మహిళాసాధికారత, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి వంటిరంగాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.

**ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి ప్రదర్శన...**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శకటాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. అనంతరం పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ తదితరశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఆయాశాఖల ద్వారా అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్నసేవలను అధికారులు మంత్రికి వివరించారు.

**ఉత్తమ సేవలకు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు...**
జిల్లాపరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఉత్తమసేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను ఈసందర్భంగా అభినందించారు. ఉత్తమప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వై.నితిన్‌కు ఉత్తమసేవలకు ప్రశంసాపత్రం అందించారు.

**మహిళాసంఘాలకు ఆర్థిక చేయూత...**
మహిళా స్వయంసహాయకసంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంలో భాగంగా భారీగా ఆర్థికసహాయం అందించారు. గ్రామీణ స్వయంసహాయక సంఘాలకు, అదేవిధంగా మెప్మాపరిధిలోని పట్టణ స్వయంసహాయక సంఘాలకు, మొత్తంగా రూ.280.30 కోట్ల విలువైన ఆర్థికసహాయాన్ని స్వయంసహాయక సంఘాలకు అందించడంద్వారా మహిళల ఆర్థికస్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీటవేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మహిళలు కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించేలా ప్రభుత్వం పలుకార్యక్రమాలను అమలుచేస్తోందన్నారు.

**చిన్నారుల దేశభక్తి ప్రదర్శనలకు విశేష స్పందన...**
స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిన్నారులు నిర్వహించిన నృత్యాలు, దేశభక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకశోభను తీసుకొచ్చాయి. కెజిబివి మహేశ్వరం, ఎవిఎన్ ఇంటర్నేషనల్ స్కూల్, టిఎస్ మోడల్ స్కూల్ నేదునూర్, వివేక విద్యా భారతి ఆమనగల్, జడ్‌పిహెచ్‌ఎస్ తుక్కుగూడ తదితరవిద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ముగిసిన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. వేడుకల్లో ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి, శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు డాక్టర్ కె.కిరణ్మయి, చంద్రారెడ్డి, శంషాబాద్ డిసిపి బి.రాజేష్, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, కలెక్టరేట్ ఏఓ సునీల్, వివిధశాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సాంకేతికతతో ప్రజాపంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శక

-నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
-ప్రతి అర్హతగల కుటుంబానికి స్మార్ట్ రేషన్‌కార్డు అందేలా చర్యలు

**రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ప్రజలకు నిత్యావసరసరుకులను పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థను ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో మరింత పటిష్టంచేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రమిద కన్వెన్షన్‌లో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేశారు.

**సాంకేతికతతో పారదర్శక సేవలు...**
స్మార్ట్ రేషన్‌కార్డుల ద్వారా ప్రజాపంపిణీ వ్యవస్థలో ఆధునికసాంకేతికతను అందుబాటులోకితీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. కార్డులో క్యూఆర్ కోడ్‌తోపాటు ఆధార్ ఆధారిత వివరాలు, కుటుంబ సభ్యుల పూర్తివివరాలను డిజిటల్ విధానంలో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు ఎప్పుడు, ఎంత పరిమాణంలో రేషన్ సరుకులు తీసుకున్నారనే వివరాలు కూడా డిజిటల్‌గా నమోదవుతాయని, దీంతో పంపిణీ ప్రక్రియలో పారదర్శకత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వసంక్షేమపథకాల ప్రయోజనాలు అందేలా చర్యలుతీసుకుంటున్నామని స్పష్టంచేశారు. కొత్తగా రేషన్‌కార్డులు పొందిన కుటుంబాలతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో అర్హులైన కుటుంబసభ్యుల పేర్లను చేర్చుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.

**పేదలకు ఉచిత సన్నబియ్యం....**
రాష్ట్రప్రభుత్వం పేదప్రజలకు ఉచితంగా సన్నరకం బియ్యాన్ని అందిస్తోందని మంత్రి చెప్పారు. ఒక్కోవ్యక్తికి నెలకు 6కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీచేస్తున్నామని, దీనివల్ల పేద కుటుంబాలపై ఆర్థికభారం తగ్గుతోందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో సుమారు 6.72లక్షల రేషన్‌కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా సుమారు 1.12 లక్షల రేషన్‌కార్డులు మంజూరుచేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబసభ్యుల పేర్లను చేర్చడంద్వారా మరింతమందికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు.

**ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం...**
ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పేద కుటుంబాలకు ఆహారభద్రతతో పాటు విద్యుత్, గ్యాస్, రవాణా తదితర రంగాల్లో ఆర్థిక ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.

**రేషన్ డీలర్లు నాణ్యమైన సేవలు అందించాలి...**
ప్రజాపంపిణీ వ్యవస్థలో రేషన్‌డీలర్ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు నిర్ణీత పరిమాణంలో, ఎలాంటి కోతలులేకుండా నాణ్యమైనసేవలు అందించాలని కోరారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టిలోకితీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో జనాభా పెరుగుదల, ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని 78 కొత్త రేషన్‌షాపుల ఏర్పాటుకు చర్యలుచేపడుతున్నామని మంత్రి తెలిపారు. కొత్త రేషన్‌షాప్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసి పరీక్షల ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. త్వరలోనే నియామక ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు.

**స్మార్ట్ యుగంలో స్మార్ట్ సేవలు...**
సాంకేతిక పరిజ్ఞానం ప్రతిరంగంలో కీలకంగా మారిందని మంత్రి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను కూడా డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అదేలక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభించిన ఈవిధానం త్వరలోనే అన్నిప్రాంతాల్లోని అందుబాటులోకి వస్తుందన్నారు.

**ప్రతి అర్హత కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు...**
జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో సుమారు 6.75 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యుల వివరాలను రేషన్‌కార్డుల్లో నమోదు చేయడం, అర్హులైనకుటుంబాలను చేర్చడంద్వారా జిల్లాలో సుమారు 1.06లక్షలమంది కొత్త లబ్ధిదారులు చేరారని వివరించారు. గతంలో కాగితపు రేషన్ కార్డులు అందించగా, ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. వివిధ ప్రభుత్వసేవలు, సంక్షేమపథకాలకు గుర్తింపు పత్రంగా ఉపయోగపడేలా రూపొందించబడిందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలోపాల్గొన్న శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్, అరికేపూడి గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంక్షేమపథకాలను అమలుచేస్తోందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయంచేసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు వనజాత, హరీష్, సంబంధితశాఖల అధికారులు, రేషన్‌డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుంది..

-రేషన్‌కార్డు లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నడూ మరువరాదు
-శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్



లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
పేదల ఆకలితీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు పేదలకు లబ్ది చేకూర్చేలా ఉన్నాయని శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలునందు ఏర్పాటుచేసిన డిజిటల్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ల్యామినేటెడ్ స్మార్ట్ కార్డు ఇస్తే లబ్దిదారులకు లాభం చేకూరుతుందని సిఎం రేవంత్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. స్మార్ట్‌కార్డు వల్ల లబ్దిదారులు ఎక్కడ ఉన్నా రేషన్‌షాపు ద్వారా సన్నబియ్యం తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో మహిళలకు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతు భరోసా ఎకరానికి 12 వేలు పంట పెట్టుబడి ఇస్తుందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నడూమరువరాదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో జరిగే అభివృద్ధిగురించి మహిళలు, యువకులు మాట్లాడుకోవాలని, ఈసందర్భంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్నవారి పేర్లతో స్మార్ట్ రేషన్‌కార్డు ఉంటుందని, 20 మండలాల్లో 400 మందికి రేషన్ కార్డ్సు పంపిణీ చేయడం జరుగుతుందని, కొత్త పెన్షన్‌కోసం ప్రతిమండలం ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తుచేసుకోవచ్చని, ప్రతి మండలంలో ప్రతిసోమవారం మండలప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

తాండూర్ శాసనసభ్యులు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, పేదవాడిబియ్యం ఎవరూ తీసుకోకుండా ఉండేవిధంగా ఎక్కడ ఉంటే అక్కడ సన్నబియ్యం తీసుకునే వెసులుబాటు ఈస్మార్ట్‌కార్డువల్ల ఉంటుందని అన్నారు. బీద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు.

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తిండి, బట్ట, ఇల్లు ఇచ్చేవిధంగా ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని పేదప్రజల ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డ్సు పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జిల్లాలో 44733 స్మార్ట్ రేషన్‌కార్డ్సు ఇవ్వటం జరిగిందని అన్నారు.

సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు ఉమాశంకర్‌ప్రసాద్, వెంకటాచారి, జడ్పి సిఈఓ సుధీర్, ఎస్ఎఫ్‌సి రంగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సుధాకర్‌రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, డిఎస్ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొమరబండకు చెందిన ఉమ్మెత్తల మహేందర్ (40) అదృశ్యమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గురువారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన మహేందర్ తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు వెంటనే బంధువులను, పరిచయస్తులను సంప్రదించి, ఆచూకీ వెతకగా ఎంతటికి లభించకపోవడంతో షాబాద్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. అదృశ్యమైన మహేందర్ ఆచూకీ తెలిసినవారు సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు.



ఉమ్మెత్తల మహేందం

## జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌కు మరో అరుదైన గౌరవం

**ధారూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా పోలీస్‌కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులునిర్వహిస్తున్న ఎం. శివకుమార్‌కు పోలీస్‌శాఖలో ఆయన అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలకు మరోసారి అరుదైన గుర్తింపు లభించింది. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మెరిటోరియస్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్, జిల్లా ఎస్పీ సమక్షంలో ఆయన ఈ ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ధారూర్‌మండలం గట్టేపల్లిగ్రామానికి చెందిన శివకుమార్‌కు ఇలాంటి ప్రతిష్ఠాత్మక గౌరవం లభించడం రెండోసారి. గతంలో 2025 జూన్ 2న తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగాకూడా ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధినిర్వహణలో ఆయన చూపుతున్న నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవలే ఈ వరుస విజయాలకు కారణమని అధికారులు కొనియాడారు. ఈ వేడుకతో ఆయన కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు స్వగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి ప్రోత్సహించిన ఉన్నతాధికారులకు శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈగుర్తింపు మరింత ఉత్సాహంగా విధులునిర్వర్తించేందుకు దోహదపడుతుందన్నారు.

## దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి ...ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

**బేగంపేట ఆగస్టు 15,ప్రభాతవార్త**

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని,ఆనాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు.బ్రాహ్మణవాడీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పీ.వీ.ప్రభాకర్ రావు,సురభి సోలార్ డైరెక్టర్ శేఖర్ మారంరాజు చిన్నారులు పాల్గొన్నారు.చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసారు.

## నేడు బాగ్అంబర్‌పేటలో ఉచిత వైద్య శిబిరం




ఉచిత వైద్య శిబిరంపై ఆటోల ద్వారా బాగ్అంబర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న శంభుల ఉషశ్రీ, శ్రీకాంత్‌గౌడ్ దంపతులు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త**

బాగ్అంబర్‌పేటలో మెడికోవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శంభుల ఫౌండేషన్ చైర్మన్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్‌లు తెలిపారు. ఆదివారం బాగ్అంబర్‌పేట రెడ్ బిల్డింగ్ సమీపంలోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ శిబిరానికి పెద్దఎత్తున ప్రజలందరూ పాల్గొని, వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వి.హనుమంతరావు,అంబర్‌పేట నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్,తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సంప్రదింపులతోపాటు రక్తపోటు పరీక్ష, రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష, ఆక్సిజన్ సాచ్యురేషన్ పరీక్ష,దంత పరీక్ష, కంటి పరీక్ష, జనరల్ ఫిజీషియన్,కార్డియాలజిస్ట్ వైద్య సంప్రదింపుల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.వ్యాధులను ముందుగానే గుర్తించడం, సకాలంలో వైద్యుల సలహా తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

### కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 15ప్రభాతవార్త**

అంబర్‌పేట్ కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ శాశ్వత అధ్యక్షుడు వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిమ్స్ హాస్పిటల్ సహకారంతో అసోసియేషన్‌లో మెంబర్‌షిప్ తీసుకున్న ప్రతి సభ్యుడికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంబర్‌పేట్ కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మెంబర్‌షిప్ సర్టిఫికెట్‌ను ఆవిష్కరించారు. మెంబర్‌షిప్ తీసుకున్న ప్రతి మెడికల్ షాప్‌కు అతి త్వరలో మెంబర్‌షిప్ సర్టిఫికెట్ అందజేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్‌పేట్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌సింగ్, ప్రొఫెసర్ ముజుబుద్దీన్ హాజరయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ రమాకాంత్, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండురంగస్వామి, పబ్లిసిటీ సెక్రటరీ కిరణ్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్త్య గురుకులం సంస్కృత మాధ్యమంలో పాఠ్య ప్రణాళిక

**సైఫాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

చిన్నారుల కోసం సంస్కృత మాధ్యమంలో పాఠ్య ప్రణాళికను తమ సంస్థ ఆగస్త్య గురుకులం అందిస్తుందని సంస్థ సిఈవో యామిని దలాల్ తెలిపారు. హైదరాబాద్‌లో తమ సంస్థ క్యాంపస్‌ను స్థాపించే యత్నంలో భాగంగా పర్యటిస్తున్నామని, ఈ మేరకు సంస్కృతం, సనాతన ధర్మం, నాగరికథ అధ్యయనాలు, భారతీయ జ్ఞాన వ్యవస్థలకు సంబంధించిన ప్రముఖులు పండితులు, విద్యావేత్తలను కలిసి మద్దతు సమీకరిస్తున్నామని శనివారం నాడిక్కడ ఆమె మీడియాకు తెలిపారు. సంస్కృత మాధ్యమం పాఠ్య ప్రణాళికలను అందించే ఏకైక సంస్థగా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందన్నారు. బాల్యంలోనే సంస్కృత భాషతో పరిచయం పిల్లల మేధో సామర్థ్యాన్ని పదునెక్కిస్తుందని, సంస్కృత మాధ్యమం పిల్లలను వారి నాగరకథ మూలాలతో అనుసంధానించడమే కాకుండా సాంకేతిక శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయిలో మేధోపర పురోగతికి ముందు వరసతో నిలవాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. పిల్లలకు ధార్మిక మూలాధారాలతో ముడిపడిన భారతీయ విద్యా విధానాన్ని కోరుకుంటున్న తల్లిదండ్రులు విద్యావేత్తల సమాజం వేగంగా విస్తరిస్తున్న ఈ నగరంలో ఈ క్యాంపస్ ఏర్పడితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ క్యాంపస్ ప్రవేశాలు, కాల వ్యవధిలు, ఇతర వివరాల కోసం 7483979190 సెల్ నెంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.

## 22ఏ నిషేధిత భూముల రికార్డుల పరిశీలన



రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీధర్

**అత్తాపూర్ ఆగస్టు 15,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 22 ఏ నిషేధిత భూముల జాబితాను పరిశీలిస్తున్నట్లు రాజేంద్రనగర్ ఆర్డిఓ శ్రీధర్ తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ మండలంలోని 22 ఏ నిషేధిత భూముల రికార్డులను తాసిల్దార్ బొమ్మ రాములు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆర్డిఓ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ.. .ప్రజలు చెందుతున్న ఆందోళనకు ప్రభుత్వం స్పందించి రెవెన్యూ అధికారులను రికార్డులను పునః పరిశీలించాలని ఆదేశించటంతో రికార్డులను పరిశీలిస్తున్నామన్నామని తెలిపారు. శనివారం, ఆదివారం కూడ ఈ అంశంపై రికార్డులను పరిశీలిస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఆధునిక భారతదేశాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే

**:ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డా.సంజీవరెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 15ప్రభాతవార్త**

స్వాతంత్రం సిద్ధించిన తరువాత కాంగ్రెస్ పార్టీయే ఆధునిక భారతదేశాన్నినిర్మించిందని, నేడు బీజేపీ దానిని విచ్ఛిన్నం చేస్తుందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ డా.జి.సంజీవరెడ్డి మండిపడ్డారు. నారాయగూడ, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యాలయం వద్ద డా. జి సంజీవ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి సంస్థాగత, పారిశ్రామిక, ప్రభుత్వ రంగ సంస్థలు, రాజ్యాంగ ప్రజాస్వామ్యం, విదేశాంగ విధానంలో అలీన విధానం వంటి వ్యవస్థలకు కాంగ్రెస్ పార్టీయే పునాదులు వేసిందని, బహుళమత, బహుళభాషా, బహుళసాంస్కృతిక గుర్తింపును గుర్తించి, పరిరక్షించడం దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు కృషి చేశాయని గుర్తు చేసారు. నేటి నిరంకుశ బీజేపీ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదానికి, సమాఖ్య వాదాన్ని క్షీణింపజేస్తుందని, దేశ ప్రజలను మత ప్రాతిపదికన విభజిస్తుందని,ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతరేక విధానాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం, హక్కులు కల్పించిన రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఖుని చేస్తుందని, దీనిని అడ్డుకొని భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన దేశపు గొప్ప సంప్రదాయాలు మరియు విలువలను విశ్వసించే ప్రజాస్వామ్య శక్తులన్నీ, లౌకిక గణతంత్ర దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు రాజకీయ వ్యవస్థను పరిరక్షించడానికి ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్‌యాదవ్, నాయకులూ గొడిశాల అబ్రహం, జి.మల్లేష్‌గౌడ్, టి.రాఘవేంద్ర రాజ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతే దేశాభివృద్ధికి తారకమంత్రం

**- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు**



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న విసి నిత్యానందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు, విశ్వవిద్యాలయ సిబ్బంది

**నాంపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సమగ్రత, సమైక్యతను కాపాడుతూ జాతీయ సమైక్యతతే దేశాభివృద్ధికి తారకమంత్రంగా యువత కీలకపాత్ర పోషించాలని విద్యార్థులకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు పిలుపునిచ్చారు. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం నాంపల్లిఓని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ సుదీర్ఘ బ్రిటీష్ పాలన నుండి దేశానికి విముక్తిపొంది స్వాతంత్ర్యం సాధించుకున్న భారతదేశ 8 దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుందని ఆయన పేర్కొన్నారు. దేశం మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. యువతలో దేశభక్తి, సమగ్రత, సమైక్యత భావాలను రేకెత్తించి దేశాభివృద్ధికి వెన్నెముకగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాల రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తోపాటు బోధన, బోధనేత సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. మహేష్ గౌడ్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డు లభించింది.ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఆగస్టు 15న జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్ చేతుల మీదుగా మహేష్ గౌడ్ అవార్డును అందుకున్నారు. అదే విధంగా ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్సై ఎం.డి. మీరాజ్ కూడా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.విధి పట్ల అంకితభావంతో సేవలందించిన పోలీసు అధికారులు మహేష్ గౌడ్, మీరాజ్‌లను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

### పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేత



పారిశుధ్య కార్మికులకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**జీడిమెట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త**

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. గోవర్ధన్ గౌడ్, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) జి. నిఖిల్ రెడ్డి, ఏసీపీ ఆర్. సుమిత్ర, డిప్యూటీ ఈఈ (ఎం) ఎస్. అనురాగ్ మహాదేవ్, డీపీఓ మల్లికార్జున్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన పారిశుధ్య కార్మికులు, ఎస్ఎఫ్ఏలు, కార్యాలయ సిబ్బందిని ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. వారి సేవలను అధికారులు ప్రశంసిస్తూ మరింత అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.



హైదరాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న హైదరాబాద్ డిపిఆర్ఓ మహమ్మద్ హబీబ్



అంబర్‌పేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె రోహిత్, చిత్రంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నేతలు రామ్మోహన్, గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు

### జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య



విద్యానగర్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, చిత్రంలో శ్యామలరావు తదితరులు

**హైదరాబాద్ ఆగస్టు 15 ( ప్రభాతవార్త ) :**

జాతీయ పతాకరుపకర్త పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విద్యానగర్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంస్థ ఛైర్‌పర్సన్ శ్యామల్ రావు, జనరల్ సెక్రెటరీ బంగారు ప్రశాంత్, ట్రస్ట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా మేడి సత్యనారాయణ, పానుగంటి లక్ష్మణ్, మాన్యం శ్రీకాంత్, ఫణి తదితరులు విచ్చేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎస్ ఈ ఎస్ స్కూల్ విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.పెద్దలు, చిన్నారులు, సంస్థ సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

### విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ



పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న సంక్షేమ సమితి సభ్యులు.

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్స విడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ సమితి భవనం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీలోని సాగిరామకృష్ణమరాజు కమ్యూనిటీ హాల్‌లో పేద విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్, అల్లూరి సీతారామరాజు పేర్లపై స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. 158 మంది బాల బాలికలకు రూ.8 లక్షల 23 వేలను చెక్కుల రూపంలో అందజేశారు. దాతల నుంచి రూ.2 లక్షల 8వేల 122 అందుకోగా, సంక్షేమ సమితి నుంచి వారి వంతు రూ.6 లక్షల 15 వేల 870 ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ కార్యదర్శి బోడె సాంబశివరావు సభాముఖంగా దాతలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మనోహర్‌రావు, ఉపాధ్యక్షులు గంగారెడ్డి, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, ప్రత్యేక కమిటీ సభ్యులు రాజ్‌గోపాల్, జీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హైదర్షాకోట్ డివిజన్ పరిధిలో మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి



మణికొండ డివిజన్‌లో త్రివర్ణ పతకాంను ఎగురావేస్తున్న మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి

## దక్షిణ మధ్యరైల్వేలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**తార్నాక, ప్రభాతవార్త ఆగస్టు 15 :** దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఎగురవేసి ఆర్‌పీఎఫ్ గౌరవ వందనం స్వీకరించారు. అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాశ్, ఐజీ, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్, అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆర్‌పీఎఫ్ కమాండో, డాగ్ షోలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో దక్షిణ మధ్య రైల్వే రూ.4,060.57 కోట్ల స్థూల ఆదాయం సాధించిందన్నారు. 30.593 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసినట్లు తెలిపారు. భద్రతకు ప్రాధాన్యమిస్తూ 135.22 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్ధరణ, 20 రోడ్డు అండర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తిచేశామన్నారు.కాజీపేట–బల్హార్షా ట్రిప్లింగ్ ప్రాజెక్టు పూర్తయిందని, కొత్త రైలు సర్వీసులు, ప్రత్యేక రైళ్లతో ప్రయాణికుల అవసరాలను తీర్చుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ సామర్థ్యాన్ని 13.34 మెగావాట్లకు పెంచినట్లు వెల్లడించారు. రైల్వే సిబ్బంది, కుటుంబ సభ్యుల సమష్టి కృషితో మరింత అభివృద్ధి సాధిస్తామని జీఎం పేర్కొన్నారు.



అధికారులతో గౌరవ వందం స్వీకరిస్తున్న జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

## ప్రశ్నించే తత్వమే నూతన ఆవిష్కరణలకు నాంది

**-వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ ఈసీ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ**

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 15 :**

ప్రశ్నించే తత్వమే నూతన ఆవిష్కరణలకు నాంది అని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ అన్నారు. కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వీసీ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్య, సమానత్వం, సౌభ్రాతృత్వమన్నారు. ప్రశ్నించే గొంతుకలు భావి కాలపు ఆశాజ్యోతులని, విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని, సహజీవన సంబంధాలు మెరుగుపడతాయని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ఆత్మ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, అందిస్తున్న సహాయ సహకారాలతో మహిళా విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ అగ్రగామి యూనివర్సిటీల సరసన చేర్చడమే లక్ష్యమన్నారు. విద్యార్థినులకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా వైద్యులు, నర్సులను, అంబులెన్సు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడానికి, నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్ది పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి తీసుకు రావడానికి అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. బోధనను మెరుగుపరచడం, పరిశోధనలను ప్రోత్సహించడం కోసం రెగ్యులర్, కాంట్రాక్ట్, సెల్ఫ్ ఫైనాన్స్, పార్ట్ టైమ్ అధ్యాపకులకు వైస్ ఛాన్స్‌లర్ అవార్డులు, రీసర్చ్ గ్రాంటు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సౌజన్యంతో విద్యార్థినులకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కొత్తగా నిర్మిస్తున్న హాస్టల్ బ్లాక్, స్పోర్ట్స్, అకడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీలో దీర్ఘకాలంగా నెలకొన్న తాగునీటి, మురుగునీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించామన్నారు. విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయాన్ని విస్తరిస్తామని లా, ఇంజనీరింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫార్మసీ, ఇండస్ట్రీకి తగిన కోర్సులను ప్రవేశపెడతామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న మహిళా కళాశాలలను వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా చేర్చడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం మాట్లాడుతూ .. రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణంగా నిలిచే మహిళా విశ్వవిద్యాలయంగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవి ద్యాలయాన్ని తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి వేదికగా విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతోపాటు అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో సమష్టిగా కృషి చేస్తామన్నారు.

### బెస్ట్ మెడికల్ ఆఫీసర్ అవార్డు అందుకోవటం సంతోషకరం : డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి



అవార్డు అందుకుంటున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

**ముషీరాబాద్, ఆగస్ట్ 15, ప్రభాతవార్త:** బెస్ట్ మెడికల్ ఆఫీసర్ అవార్డు అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల చేతుల మీదగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. వైద్య రంగంలో ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి, అవార్డుతో సత్కరించటం, తనలాంటి వారికి ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు.

### హనుమాన్‌నగర్‌లో ఓపెన్ జిమ్



ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న ప్రెసిడెంట్ భాస్కర్, జనరల్ సెక్రటరీ పి.రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త:**

తట్టి అన్నారం, హనుమాన్ నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెసిడెంట్ పి.భాను చందర్, వైస్ ప్రెసిడెంట్ డి.భాస్కర్, జనరల్ సెక్రటరీ పి.రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ రా.రాము, ట్రెజరర్ ఈ.సతీష్, సలహాదారులు పి. కోటేశ్వరరావు డి.సుధాకర్ గౌడ్‌లతోపాటు కాలనీలకు చెందిన మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుమందు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.

### ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



మదీనగూడలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు జోనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, డిప్యూటి కమిషనర్లు, ఆయా విభాగాల అధికారులు హజరయ్యారు. మండల రెవెన్యూ కార్యాయలంలో తహశిల్దార్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, స్థానిక నాయకులు జాతీయ జెండాను అవిష్కరించారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను అవిష్కరించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ టీఆర్ఎస్ ఇంచార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మదీనగూడలో జాతీయ జెండాను అవిష్కరించారు.

## మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ జిమ్ ట్రైనర్

**- జూబ్లీహిల్స్‌లో హైడ్రోపోనిక్ వీడ్ పట్టివేత**



అరెస్ట్ అయిన కబీర్ మినోచా



అరెస్ట్ అయిన తలారి హేమంత్

**జూబ్లీహిల్స్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్‌లో అక్రమంగా మాదకద్రవ్యాలు కలిగి ఉన్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్‌లోని నీరూస్ షాపింగ్ మాల్ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా తారసపడిన ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నారు. వారిని విచారించగా వారి వద్ద నుంచి హైడ్రోపోనిక్ వీడ్ ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన కబీర్ మినోచా(24) మాదాపూర్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఇతను పైలెట్ ట్రైనింగ్ చేసి చివరిలో వదిలేశాడు. గత రెండు సంవత్సరాలుగా జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. చాలా రోజులుగా మాదకద్రవ్యాలకు అలవాటు పడిన అతను పలు ప్రాంతాల నుంచి గంజాయి, వీడ్ ఆయిల్ తదితర మాదకద్రవ్యాలను సేకరించి వినియోగిస్తున్నట్లు పోలీసులు తమ విచారణలో గుర్తించారు. అతనితోపాటు ఏపీలోని రాజమండ్రి జిల్లాకు చెందిన తలారి హేమంత్ (26) సైతం గంజాయి వినియోగిస్తున్నట్లు పోలీఉసలు గుర్తించారు. వీరిద్దరి నుంచి 80 గ్రాముల హైడ్రోపోనిక్ వీడ్‌తో పాటు మరో 15 గ్రాముల మాదకద్రవ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ కేసులో ప్రధాన డ్రగ్ పెడ్లర్‌గా భావిస్తున్న పాతబస్తీకి చెందిన సాగర్ పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నిజాంపేట్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

**నిజాంపేట్, ఆగస్టు 15, ప్రభాతవార్త**

బీజేపీ నిజాంపేట డివిజన్273 ఆధ్వర్యంలో ఆగస్టు 14, 15 తేదీల్లో హర్ ఘర్ తిరంగా యాత్ర, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఆగస్టు 14న కౌశల్య కాలనీ ఎన్ఆర్ఐ సర్కిల్ నుంచి ప్రారంభమైన తిరంగా యాత్ర ఎస్ఎల్‌జీ సర్కిల్, ఇండియన్ బజార్ మీదుగా కొనసాగింది. విద్యార్థులు, స్థానికులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వందేమాతరం, జైహింద్ నినాదాలతో దేశభక్తిని చాటారు. ఆగస్టు 15న ఎస్ఎల్‌జీ సర్కిల్, కేటీఆర్ కాలనీలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు కొల్లి మాధవి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, అఖండత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.డివిజన్ 273 అధ్యక్షుడు ఎన్. ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మాల్లో సుమన్ రావు, పద్మప్రసాద్, గోపతి సురేష్, శ్రీనివాస్ గుప్తా, శరత్ చౌదరి, ఉదయ్ కిరణ్, కాసాని సంతోష్, అమర్, ప్రహ్లాద్, కౌశిక్ నాయుడు, నరసింహారెడ్డి, లోకేష్, ప్రవీణ్, గోపాలకృష్ణ రాజు, రామకృష్ణ రాజు తదితర నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## చాతుర్యాస్య మండలదీక్ష, సుదర్శన శతక పారాయణం ప్రారంభం

**చాంద్రాయణగుట్ట, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శనివారం నుండి 41 రోజుల పాటు చాతుర్మాస్య మండల దీక్షా అనుష్టానం ప్రారంభమైయ్యింది. అంతకుముందు రోజు చాంద్రాయణగుట్ట శ్రీ దేవి దేవాలయంలో సన్నాహక పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. లోకల్యాణం, సకల జనాభ్యుదయం కోరుతూ సంపత్ రా మానుజా చార్యుల బంటీ మహారాజ్, ఆలయ ప్రధాన అర్చకులు ప్రమోద్ కుమార్ కార్వాంకర్ల పర్యవేక్షణలో మండల దీక్ష అనుష్టాన సమేత శ్రీ సుదర్శన శతక పారాయణం భక్తిశ్రద్ధలతో చేశారు. అదేవిధంగా మహా పూర్ణాహుతి, సుదర్శన హోమం, మహా అన్న దానం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకున్న వారి గోత్రనామనక్షత్రాలతో అర్చక స్వాములు సంకల్పం చేశారు. ఆసక్తిగల భక్తులు ఆల యంలో అర్చకస్వాములను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు విఠల్ కుమార్ కార్వాంక ర్, కపిల్ కార్వాంకర్, సౌరవ్ కార్వాంకర్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-500 మీటర్ల పొడవైన జాతీయజెండాతో విద్యార్థుల ర్యాలీ



500 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కొడంగల్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 500 మీటర్ల జాతీయ జెండాతో స్థానిక పాఠశాల నుంచి కొడంగల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు సమరయోధుల వేషధారణతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర గురించి ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్ విద్యార్థులకు వివరించారు. సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డి.వి. నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులుగా ఎంఆర్ఓ,మున్సిపల్ కమిషనర్



మున్సిపల్‌కమిషనర్ బలరాంనాయక్



తహసీల్దార్ రాంబాబు

**కొడంగల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కొడంగల్ మండలంలో విధులునిర్వహిస్తున్న తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్‌లకు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు లభించాయి. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,జిల్లా కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడంలో గుర్తంపు పొందడం అభినందనీయమన్నారు.

## ఉత్తమ తహసిల్దారుగా అమరలింగంగౌడ్‌కు అవార్డు



మంత్రి చేతులమీదగా అవార్డు అందుకుంటున్న అమరలింగంగౌడ్

**శంషాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

శంషాబాద్ తహసీల్దార్ అమరలింగం గౌడ్‌కు ఉత్తమ తహసిల్దారుగా అవార్డు లభించింది.శనివారం కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శంషాబాద్ తహసీల్దార్ అమరలింగంగౌడ్ మంత్రి శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిడ్డి రంగారెడ్డి, చేవెళ్లఎమ్మెల్యే కాలే యాదయ్య ,కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్‌ను మండల సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి ,మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ,బిఆర్ఎస్ నాయకుడు చక్రధర్‌రెడ్డిలు కలిసి అభినందించారు.

## కోర్టు నిర్మాణ స్థలం పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న న్యాయమూర్తులు

**ఆమనగల్లు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలో శనివారం రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్, స్పెషల్ ఫోక్సో ఎడిజె జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, ఫోర్త్ ఏడిజె జిల్లా న్యాయమూర్తి జయరాంరెడ్డి పర్యటించారు. పట్టణంలోని కల్వకుర్తి రోడ్డు వైపు గల పరివార్ హోటల్ వెనక భాగంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించే ఆమనగల్లు ప్రాథమిక కోర్టు భవననిర్మాణం కొరకు ఎంపిక చేసిన స్థలాన్ని వారు సందర్శించి పరిశీలించారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈమేరకు కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై న్యాయమూర్తులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో న్యాయవాదుల పాత్ర గురించి వివరించారు. నిందితులను శికించి బాధితులను ఆదుకునే విధంగా న్యాయవాదులు అడుగులు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ సీనియర్ న్యాయవాదులు లక్ష్మణశర్మ, మల్లేపల్లి జగన్, ఆమనగల్లు జూనియర్‌కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శేఖర్, సంయుక్త కార్యదర్శి మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి మల్లేష్. గణేష్ గౌడ్. సంతోష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, సర్దార్ నాయక్, జగన్‌గౌడ్, రామకృష్ణ, కొప్పు కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు,బీక్య నాయక్, శిరీష్,, రామ చంద్రయ్య, లక్ష్మణ్, శివశంకర్, అజయ్ కుమార్, నరేందర్, శిరీష, శైలజ, మమత ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

**దుద్యాల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని దుద్యాల్, బొంరాస్‌పేట్ మండలాల బీఆర్ఎస్‌నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకుల ఆరోపణలను ఖండిస్తూ, రాజకీయ విమర్శలు హద్దులు దాటకూడదని హెచ్చరించారు. కాంగ్రెస్‌నాయకుల కబ్జాలను, అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే నమస్తే తెలంగాణ దినపత్రికపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఇలాంటి విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజల గొంతుకగా నిలిచిన పత్రికను కించపరిచేలా మాట్లాడటం సంస్కారహీనతకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత నర్సింహారెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాలూకా యూత్ ప్రెసిడెంట్ నరేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్, సురేష్, మాసాని వెంకటయ్య, కోట్ల యాదగిరి, నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, శివకుమార్, వాజిద్, సాయిలు, విశాల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను నెంబర్‌వన్‌గా ఉంచేలా ప్రభుత్వ కృషి

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు
-స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు
-పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిసిపి
-విధినిర్వహణలో ప్రతిభచాటిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



గౌరవవందనం స్వీకరించిన రాష్ట్రప్రభుత్వ సలహాదారు, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిసిపి దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి జరుగుతుందని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచేలా కృషి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు పేర్కొన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు విచ్చేసి కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత ఆయన పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులను జానాభాయ్, రాజారెడ్డిలను డాక్టర్ కెకె సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఆయనతో పాటు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు, డిసిపి వారికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను ఫణంగాపెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారుచేసిన కృషికి జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణను నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనను రూపకల్పన చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధిచేయటానికి నిరంతరం ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాటాల ద్వారా సాధించుకున్న భారతదేశాన్ని కాపాడుకుందామని, అదేవిధంగా ఎన్నో ఉద్యమాలతో తెలంగాణను ప్రత్యేకరాష్ట్రంగా సాధించుకున్నామని, అదేస్ఫూర్తిగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనలకు ప్రతి ఒక్కరు సమిష్టికృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు సూచించారు. ఆ తరువాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను దేశభక్తి చాటేవిధంగా నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. విధినిర్వహణలో ఉత్తమప్రతిభనుచాటిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను జిల్లాకలెక్టర్ మనుచౌదరి అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల టీమ్‌లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ మాలతి, జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లాకమిటీల మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ జాబితా పరిశీలనకు సెలవు రోజుల్లోనూ ప్రత్యేక విధులు

-అర్హతలేని సర్వే నంబర్లను గుర్తించి తొలగించేలా చర్యలు
-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



కలెక్టర్ సి.నారాయణరెడ్డి పాస్‌ఫోటో

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

22ఏ నిషేధిత జాబితా పరిశీలన ప్రక్రియను వేగవంతంచేసి, రికార్డుల ఆధారంగా వాస్తవవివరాలతో కూడిన పారదర్శకమైన,స్పష్టమైన జాబితాను రూపొందించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు.సాధారణ పని దినాల్లోనే కాకుండా సెలవు రోజుల్లోనూ సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వహిస్తూ 22ఏ జాబితాలోని సర్వే నంబర్లకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.22ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయాభూములకు సంబంధించిన పాత రెవెన్యూరికార్డులు, ప్రభుత్వ రికార్డులు, రిజిస్టర్లు, రికార్డు ఆఫ్ రైట్స్,అందుబాటులో ఉన్న ఇతరధ్రువపత్రాలను పరిశీలించి వాస్తవపరిస్థితులను నిర్ధారిస్తున్నట్లు చెప్పారు. నిబంధనల ప్రకారం 22ఏ జాబితాలో కొనసాగాల్సిన అవసరం లేని,అర్హతలేని సర్వే నంబర్లను గుర్తించి, వాటిని జాబితానుంచి తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిసర్వే నంబర్ విషయంలో రికార్డులను ఒకదానితో ఒకటి సరిపోల్చి పరిశీలిస్తున్నామని, కేవలం ప్రస్తుత రికార్డుల ఆధారంగా కాకుండా అందుబాటులో ఉన్న పాత రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, రిజిస్టర్లు, సంబంధిత ధ్రువపత్రాలను కూడా పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. 22ఏ జాబితాపరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేందుకు ఆర్డీఓలు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పనిదినాలతో పాటు సెలవురోజుల్లోనూ అవసరమైన సిబ్బందిని విధుల్లో నియమించి రికార్డుల పరిశీలన, వివరాలనిర్ధారణ, క్రాస్ వెరిఫికేషన్, జాబితా తయారీ వంటి పనులను కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

**నేడు ప్రత్యేక విధులు....**

ఈ ప్రక్రియలో భాగంగా ఆదివారం ఆగస్టు 16న సెలవు రోజైనప్పటికీ కలెక్టరేట్‌లోని రెవెన్యూ విభాగానికి చెందిన అధికారులు,సిబ్బంది ప్రత్యేకంగా విధులకు హాజరై 22ఏ జాబితాకు సంబంధించిన రికార్డులను పరిశీలించనున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. వివిధ మండలాల నుంచి అందుబాటులోకి వచ్చిన రికార్డులను పరిశీలించి, అవసరమైన వివరాలను ధ్రువీకరించడంతో పాటు సంబంధిత సర్వే నంబర్లపై స్పష్టతతీసుకురావడానికి చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. 22ఏ నిషేధిత జాబితా విషయంలో ప్రజలకు ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు తలెత్తకుండా రికార్డుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఒక సర్వేనంబర్‌ను జాబితాలో కొనసాగించాలా లేదా తొలగించాలా అనే అంశాన్ని సంబంధిత ప్రభుత్వ, రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ధారించాలని ఆదేశించారు.

**అర్హత కలిగిన భూములకే చోటు...**

22ఏ జాబితాలో అర్హత కలిగిన భూములు మాత్రమే ఉండేలా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.నిబంధనలకు లోబడి నిషేధిత జాబితాలో ఉండాల్సిన భూములను కొనసాగిస్తూ, అర్హత లేని సర్వే నంబర్లను గుర్తించి తొలగించేప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ రికార్డులు, రెవెన్యూ రికార్డులు, నిబంధనలకు అనుగుణంగా తుదిజాబితాను రూపొందించాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, రికార్డులపరిశీలనలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తొందరపాటుతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాలను సమగ్రంగా నిర్ధారించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 22ఏ జాబితా పరిశీలనను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సిఎం పేరెత్తే అర్హత నీకు లేదు..

-బొమ్మరాసిపేట్ భూముల కబ్జాల విషయంపై చర్చలకు బిఆర్ఎస్ సిద్దమా..?
-అనవసర ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డిని, బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను హెచ్చరించిన తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్



మాట్లాడుతున్న జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న నక్కా ప్రభాకర్‌గౌడ్ దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్ భూముల విషయంలో అనవసర ఆరోపణలు చేస్తూ సిఎం పేరెత్తే అర్హత మీకు లేదని, ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించేది లేదని, ప్రజాక్షేత్రంలో ఎవరు భూముల కబ్జాలు చేసారో తేలుద్దామని చర్చలకు సిద్దమా అని ఎమ్మెల్యే మల్లారెడ్డిని, బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ హెచ్చరిస్తూ సవాల్‌చేశారు. శనివారం శామీర్‌పేటమండలం బొమ్మరాసిపేట్ భూములపై విచారణ జరపాలి' అనే శీర్షిక వార్తలో వెలువడిన సంగతి తెలిసిందే. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు శుక్రవారం ధర్నాచేసిన సంగతి విదితమే. ఈసందర్భంగా శనివారం శామీర్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్‌లు మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో భూములకబ్జాలు చేసిన చరిత్ర మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఉందని, బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నీకేమి తెలుసని, నీకు ఏమిసంబంధం అని బొమ్మరాసిపేట్ భూముల విషయంలో ఆధారాలులేకుండా మాట్లాడుతున్నావని మీకు దమ్ముంటే చర్చలకురావాలని డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్‌లు సవాల్ చేశారు. బొమ్మరాసిపేట్ భూముల్లో కాంగ్రెస్ నాయకులు ఒక గజం భూమి కూడ కబ్జా చేసినట్లు ఆధారాలు చూపితే దేనికైనా సిద్దమేనని, మరీ మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేసినట్లు రుజువైతే రాజీనామాలకు సిద్దమేనా అంటూ వారు ఎద్దువా చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బొమ్మరాసిపేట్‌లో భూములతో సంబంధం ఉందని, చెరువుశిఖంలో ఉన్నట్లు తేలిందని ప్రహరీ గోడలను కూల్చివేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి గుండ్లపోచంపల్లిలో ఎస్సీ కార్పోరేషన్ భూములు కబ్జాలుచేశారని కేసునమోదు అయిందని ఆరోపించారు. లింగాపూర్‌తండలో, నాగిశెట్టిపల్లి, కేశవరం తండలో. అలియాబద్ చౌరస్తా వద్ద చెరువులో, ఘట్‌కేసర్‌మండలంఘనపూర్‌లో బఫర్ జోన్‌లో భూములు, పలుమండలాల్లో మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పలుచోట్ల భూములు చెరువు,కుంటల్లో కొనుగోలు చేయటం, పక్కల కబ్జాలకు పాల్పడటం ఎమ్మెల్యే మల్లారెడ్డికి అలవాటని, బొమ్మరాసిపేట్ భూములతో కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి సంబంధంలేదని, సిఎం అనుచరులు ఉన్నారంటూ కొందరిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బొమ్మరాసిపేట్ భూముల విషయంలో కాంగ్రెస్ నాయకుల పేర్లు కొందరివి ప్రస్తావించటం, పేర్లు ఎత్తటంపై తీవ్రంగా వారు ఖండించారు. బొమ్మరాసిపేట్ భూములపై విచారణకు చర్చలకు కాంగ్రెస్ సిద్దంగా ఉందని బిఆర్ఎస్ సిద్దంగా ఉందా అని వారు సవాల్‌చేశారు. అనవసరంగా ఆధారాలు లేకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు చేయటం విచిత్రంగా ఉందని బిఆర్ఎస్ హాయంలోనే కబ్జాలు అయినట్లు అప్పటి మంత్రులతో బొమ్మరాసిపేట్ భూములకు సంబంధం ఉందని వారు అన్నారు. ఆధారాలు లేకుండా విమర్శలుచేస్తే సహించేది లేదని ఖబర్దార్ అంటూ వారుహెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి, శామీర్‌పేట డివిజన్ అధ్యక్షులు నక్క సందీప్‌గౌడ్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, మేడ్చల్ ఎఎంసిడైరక్టర్ తుంకి బిక్షపతి, చాప రాజు, శామీర్‌పట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఎం.మహేందర్ యాదవ్, వి.నర్సింహ్మారెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, డి.సాయిబాబు, బి.మల్లేశ్ యాదవ్, కృష్ణారెడ్డి, జశ్వంత్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రామస్వామి, రమేశ్, శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**ఆమనగల్లు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. భక్తిభావంతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత ప్రజా పతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపల్ చైర్ పత్యనాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీత నరసింహ, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, సర్పంచులు నాలపట్ల నరేందర్‌రెడ్డి, రాజేశ్వరి మల్లేశ్, మండ్లి రాములు, అన్ని గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు కౌన్సిలర్‌మెంబర్లు వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన ప్రభాత బేరి ఊరేగింపు ఆకట్టుకుంది. స్వాతంత్ర్య సమరయోధులకు జై కొడుతూ ఘనంగా నివాళులు అర్పించారు.



జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## శామీర్‌పేట మండలంలో జాతీయదినోత్సవం

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



జెండాను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

శామీర్‌పేట మండల కేంద్రంలో (పాత ఎంపిడిఓ ఆఫీస్ ప్రాంగణం) ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయం, ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శనివారం శామీర్‌పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనికి ముందుగా ఎన్‌సిసి విద్యార్థులు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు ఘనంగా స్వాగతం పలికారు. జాతీయపతాక ఆవిష్కరణ తరువాత విద్యార్థులకు పుస్తకాలు,పెన్స్ పంపిణీచేశారు. ఈఎస్ఐ డిస్పెన్సరీ,జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజలకు, ఉద్యోగులకు జిల్లా అదనపు కలెక్టర్ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ కాంతమ్మ, శామీర్‌పేట తహసీల్దార్ శ్రీనివాస్, ఈఎస్ఐ డిస్పెన్సరీ ఇన్‌చార్జి డాక్టర్ కనకదుర్గదేవి, ఎంఇఓ కమలాకర్, మండల వ్యవసాయ అధికారి రమేశ్, కీసర సర్కిల్ మున్సిపల్ ఎఎంసి మధుసూదన్‌రెడ్డి, ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యులు, సిబ్బంది, మహిళా సమాఖ్య వారు, డ్వాక్రా మహిళలు, మహిళా బ్యాంకు వారు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంఇఓ ఆఫీస్ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, పలువురు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఎఓ రమేశ్, ఎంఇఓ ఆఫీస్ వద్ద ఎంఇఓ కమలాకర్, మహిళా సమాఖ్య, మహిళా బ్యాంకుల వద్ద మహిళాప్రతినిధులు జాతీయపతాకాలను ఆవిష్కరించారు. దీనిలో పలువురు ఆయాశాఖల ఉద్యోగులు, సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. శామీర్‌పేటలో పోలీస్‌స్టేషన్ వద్ద, సామాజిక ఆరోగ్యకేంద్రం వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల వద్ద, పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దీనిలో ఉద్యోగులు, సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద..**

అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు గాదె వెంకటేశ, గుర్కు కుమార్ యాదవ్, ముద్దం సుదాకర్‌రెడ్డి, మరికొందరు కౌన్సిలర్లు, పలువురు అధికారులు, సిబ్బంది,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**మూడుచింతలపల్లి మండల కేంద్రంలో..**

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ జాము రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జాము రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ ఎండి గులాం ఇద్రీస్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలక్ నీరజ్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఆటల్లో విజయం.. కళల్లో ప్రతిభ..

-శ్రీఅక్షర విద్యార్థులకు బహుమతుల వెల్లువ
-చెట్లను కాపాడుకుందాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

**కొత్తూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కొత్తూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ అక్షర హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చెట్లను నాటడం, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రకృతిని కాపాడుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని విద్యార్థులు తమప్రదర్శన ద్వారా చక్కగా చాటిచెప్పారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశంసించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు శ్రీ అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ వీరమోని దేవేందర్ ముదిరాజ్, డైరెక్టర్ బీవీరెడ్డి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే శ్రీ అక్షర హై స్కూల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ శ్రీ అక్షర హై స్కూల్ యాజమాన్యం చేపట్టిన కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి. అదేవిధంగా కొత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి, తాసిల్దార్ కార్యాలయంలో ముంతాజ్ బేగం జాతీయ జెండాను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

## పురవీధుల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

షాబాద్ మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. శనివారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, రాజకీయ పార్టీ కార్యాలయలు, ఆస్పత్రులు, యువజనసంఘాలు, అంగన్వాడీకేంద్రాలు, తదితర కార్యాలయాలపై జాతీయజెండా రెపరెపలాడింది. మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగరావేశారు. ఈ జెండా కార్యక్రమంలో ఆయా గ్రామల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు గుర్తింపు..

-అరుంధతికి ఉత్తమ ఎంపీడీవో పురస్కారం

**కొత్తూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సిహెచ్. అరుంధతి ప్రతిష్టాత్మక ఉత్తమ ఎంపీడీవో అవార్డును అందుకున్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో చొరవ చూపడం వంటి అంశాల్లో ఆమె అందించిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకోవడం పట్ల అరుంధతికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.



మంత్రి, కలెక్టర్ చేతులమీదగా అవార్డు అందుకుంటున్న అరుంధతి

## యువశక్తి యూత్ ఆధ్వర్యంలో సరస్వతీదేవి విగ్రహ ఆవిష్కరణ



విగ్రహావిష్కరణలో సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులు

**కేశంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలో కొండారెడ్డిపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో యువశక్తియూత్ అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ, పూజాకార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పల్లె అనంత్‌కుమార్, డిప్యూటీ సర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కొండారెడ్డిపల్లి గ్రామప్రజలు, యువకులు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. యువశక్తి యూత్ ఏర్పడిన తర్వాత నిర్వహించిన తొలికార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థిని భారతమాత వేషధారణలో ఉన్న చిన్నారి చేతులమీదుగా జరిపించారు. ఇంతఘనంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్క సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి



రేషన్ స్మార్ట్‌కార్డులను అందజేస్తున్న మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్

**కీసర, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ప్రజలందరూ రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజు కోరారు. శనివారం కీసర సర్కిల్ పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ కన్వెన్షన్ హాల్‌లో ఆర్‌జికె కాలనీ రేషన్ షాపు 23 డీలర్ చంద్రకళ ఆధ్వర్యంలో ఆర్‌జికె కాలనీ వాసులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. పేదప్రజలకు సంక్షేమపథకాలు అందజేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ డివిజన్‌కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు, కీసరగుట్ట మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేకగూడ రైతులకు హెల్ప్‌డెస్క్ సౌకర్యం



హెల్ప్ లైన్ డెస్క్‌ రైతులకు యూరియా బుక్ చేస్తున్న యువకుడు

**నందిగామ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
నందిగామ మండలంలోని మేకగూడ పిఏసిఎస్ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ రైతుల సౌకర్యార్థం హెల్ప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత కొన్నినెలలుగా రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతున్న తరుణంలో వారికోసం 30టన్నుల యూరియా, డిఏపి ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. యాప్, స్మార్ట్‌ఫోన్‌లేని రైతులకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## తీరిన మరుగుదొడ్ల సమస్య



బోరుమోటార్ వేయిస్తున్న దాతలు

**కేశంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కేశంపేట మండల కేంద్రానికి మండల పరిధిలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండలకేంద్రానికి వస్తూ ఉంటారు. మండలకేంద్రంలో మరుగుదొడ్ల లేకపోవడంతో ఎన్నోసార్లు ఉన్నత అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది. పంద్రాగస్టు సందర్భంగా దాతలు కేశంపేట ఉపసర్పంచ్ కతరవత్ రాజు, కేశంపేట మాజీ వార్డ్ సభ్యుడు కడియాల అంజయ్యముదిరాజ్, మూడవత్ శంకర్‌ల సహకారంతో బోరు మోటార్ వేయించారు. ఈసందర్భంగా దాతలు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజల కష్టాలను గుర్తించి తమ వంతు సహాయంగా బోరు మోటార్ ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, బి జె పి సీనియర్ నాయకులు తలసాని పవన్ కుమార్ రెడ్డి,పిల్లి అమరేష్, కృష్ణయ్య, పోలేమోని సతీష్ ముదిరాజ్, రమణారెడ్డి, బైకని శేఖర్, ప్రవీణ్‌రెడ్డి, రాంచేంద్రీ, శివ, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషిచేస్తా

**షాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా బీఆర్ఎస్ పార్టీ, సొంత నిధులతో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న పాఠశాల భవననిర్మాణానికి శనివారం మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, త్వరలోనే పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేతలు కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అశోక్,ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, అంబేడ్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**దౌల్తాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిదులు వారి కార్యాలయాల దగ్గర త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. మండల కేంద్రంలోని ఆయా కార్యాలయాల్లో అధికారులు, మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు ఆయాగ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



జెండా వేడుకల్లో తహసీల్దార్ సైదులు



అవార్డు అందుకుంటున్న అధికారి ప్రభాకర్‌రావు



నాగారం సెరినిటి పాఠశాలలో



వేడుకల్లో మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళారెడ్డి



జెండావందనం చేస్తున్న తహసీల్దారు విజయ్‌కుమార్




వేడుకల్లో శ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి



వేడుకల్లో సిఈఓ కధీరవన్, పోలీసులు అధికారులు



తిరంగా ర్యాలీలో ఏసిపి శ్రీకాంత్‌గౌడ్, సిఐలు, ఎస్ఐలు



జెండా ఎగురవేస్తున్న అధికారులు



జెండావిష్కరణ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



స్వాతంత్ర్య దినోత్సవంలో అధికారులు, విద్యార్థులు



జెండావిష్కరణలో మాజీఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



జెండావిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఉపాధ్యాయులు



తహసీల్దార్ గౌతమ్‌కుమార్, రెవెన్యూ, రేషన్‌డీలర్లు



తాండూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



జెండాను ఎగురవేస్తున్న ఎంపిడిఓ శాంత

**నందిగామలో...**

**నందిగామ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
నందిగామ మండలంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సైదులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. నందిగామ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఎంపిడివో కార్యాలయం వద్ద సూపరింటెండెంట్, పోలీస్‌స్టేషన్ వద్ద ఇన్స్పెక్టర్ వీరబాబు, పిఏసిఎస్ కార్యాలయం వద్ద కుందారం వెంకట్‌రెడ్డి, మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్, చేగూరులో పసుల బుచ్చయ్యలు జాతీయజెండాలు ఎగురవేశారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ ఎం.శివశంకర్‌గౌడ్, మాజీసర్పంచ్ వంకాయల రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామిగౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, పంచాయతీ కార్యదర్శి వైవి.రాజు, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, ఏఎంసిడైరెక్టర్ నర్సింలు, సర్పంచ్‌లు మంకాల శ్రీశైలం, గడ్డల మంజుల యాదగిరి, రమావత్ మారు రాజునాయక్, లావణ్యరమేష్, సిడి తండా గబ్రు చౌహన్, బుగ్గ సాలయ్య, రాజేశ్వరి శ్రీనివాస్, జట్టకుమార్, బిజెపి నేత అశోక్‌గౌడ్, వార్డుసభ్యులు అగ్గిప్రసాద్, శివగల్ల సురేష్, శివగళ్ళ ప్రవీణ్, బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, డైరెక్టర్లు అగ్గి అంజయ్యగౌడ్, ఏకుల అరుణ అంజయ్య, కేశమోని అంజయ్యయాదవ్, చేన్నగళ్ళ జంగయ్య, మెగావత్ రవినాయక్, రమేష్, యాదయ్యగౌడ్, సీఈవో నరసింహులు, కాంగ్రెస్ నేత శివగళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**దోమలో...**

**నలుగురు ఉత్తమ అధికారులకు సేవాపురస్కారాలు...**

**దోమ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో, మండలపరిషత్ కార్యాలయంలో, అంగన్‌వాడీకేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రంలో, పోలీస్‌స్టేషన్‌లో, హాస్టల్‌లలో, పశువైద్య కేంద్రంలో, మండల మహిళా సమాఖ్య భవనంలో, ఎంఆర్‌సి కేంద్రంలో, ఉపాధీహామీ పథకం కార్యాలయంలో, ఎస్‌బిఐ భవనంలో, ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం భవనంలో, పాల ఉత్పత్తి కేంద్రంలో, అన్నిపార్టీల కార్యాలయాల్లో, శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఉత్తమ అధికారులకు అవార్డులు...**
మండలపరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో, విధులు నిర్వహిస్తున్న దోమ తహసీల్దార్ రవిందర్, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రావు, దోమ ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రంలో ఎంపిఎచ్ఇఓ ప్రభులింగం, దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రూపలక్ష్మి ఉత్తమ అధికారులగాఎంపికైనారు. శనివారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయములో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్‌తీవారీ, జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఇంటర్ బోర్డు అధికారి శంకర్ చేతుల మీదుగా సేవా పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అవార్డులు అందుకున్నారు.

**నాగారంలో...**

**కీసర, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌సర్కిల్ పరిధిలోని నాగారండివిజన్ పరిధిలోని సెరినిటి పాఠశాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నోముల వసంత తదితరులు పాల్గొన్నారు.

**యాలాల ఆర్‌బిఐఎల్ పరిశ్రమలో...**

**యాలాల, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
యాలాల మండల పరిధిలోని ఆర్‌బిఐఎల్ పరిశ్రమలో స్వాతంత్ర్యదినోత్సవవేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బుయ్యని సరళారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి జెండావందనం చేశారు. కార్యక్రమంలో ఆర్‌బిఐఎల్ పరిశ్రమ సిబ్బంది, ఉద్యోగులు, ఉత్సాహంగా పాల్గొని జాతీయజెండాకు గౌరవ వందనం సమర్పించారు.

**షాద్‌నగర్‌లో...**

**దేశరక్షణకు అంకితమైన వీరులకు ఘనసన్మానం...**

**షాద్‌నగర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
దేశరక్షణ కోసం సేవలందించిన రిటైర్డ్ ఆర్మీ అధికారులు, సైనికులను సన్మానించిన ఘట్టం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్‌చౌరస్తాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని 18వవార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషిచందులాల్, ఠాగూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిటైర్డ్ ఆర్మీసైనికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్‌చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, శ్రీనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఠాగూర్ యూత్ అసోసియేషన్‌సభ్యులు, కాలనీవాసులు, రిటైర్డ్ ఆర్మీ అధికారులు, సైనికులు తదితరులు పాల్గొన్నారు.

**పూడూరులో మండలంలో...**

**పూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పూడూరు మండల పరిధిలోని వివిధగ్రామాల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. పూడూరు పిఏసిఎస్‌లో చైర్మన్ పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి, మండల పరిషత్తు కార్యాలయం ముందు ప్రత్యేక అధికారిణి జయసుధ, తహసీల్దారు కార్యాలయంముందు తహసీల్దారు విజయ్‌కుమార్, చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి, జాతీయజెండాను ఆవిష్కరించారు. పూడూరు, ఎన్కెపల్లి, చెన్‌గోముల్, రేగడి మామిడిపల్లి, మన్నెగూడ గ్రామపంచాయతీల్లో ఖిజర్ పాష, దయాకర్, శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, తమన్నా అజీంపటేల్, కమ్లీబాయి పెంటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేనోనిగూడ, మంచన్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి, మేడికొండ, సోమన్‌గుర్తి, తిర్మలాపూర్‌తాండ, కడ్మూరు, కుత్బుల్లాపూర్, మిట్టకంకల్ తదితర గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. మండలపరిధిలోని ఆయాగ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాను ఎత్తారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పాండు, మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్ ఆయాగ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**శంషాబాద్, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో...**

**శంషాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
శంషాబాద్‌పరిధిలోని ముచ్చింతల్ సమతామూర్తికేంద్రం ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామివారి దివ్యమంగళాశాసనాలతో, అహోబిల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహించారు. త్రిదండి చిన్నజీయర్‌స్వామి స్వయంగా జాతీయజెండాను ఆవిష్కరించి, దేశభక్తిని, ఆధ్యాత్మికతను మేళవించి అందరికీ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భక్తులు, ఆశ్రమవిద్యార్థులు, భద్రతా సిబ్బంది, పరిసరప్రాంతాలప్రజలు భారీసంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. కార్యక్రమంలో పెద్ద గురువు శ్రీమాన్ రంగరామానుజాచార్యులు జిమ్స్ కాలేజి ప్రిన్సిపాల్ డా.ధోలేజీ, జీవ జాయింట్ సెక్రెటరి శ్రీమాన్ కృష్ణస్వామి, సమతామూర్తి ప్రధాన అర్చకస్వామి శ్రీమాన్ రఘుదత్తుస్వామి తదితరులు పాల్గొన్నారు.

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో...**
స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జిహెచ్ఐఎఎల్ సీఈఓ కధీర్ కధీరవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయానికి చెందిన వివిధ భాగస్వాములు పాల్గొని దేశభక్తి, జాతీయగర్వాన్ని చాటుకున్నారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన కవాతు, కేడీ9 (కే9) యూనిట్ శునకాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశ ఐక్యత, స్ఫూర్తి, అభివృద్ధిపథంలో ముందుకు సాగుతున్న భారతదేశ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ప్రతి కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

**మోమిన్‌పేట్‌లో...**

**మోమిన్‌పేట్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మోమిన్‌పేట్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పాఠశాలలో పురవీధుల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలపరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఓ రాజమల్లయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్‌ఎచ్ఓ భరత్‌భూషణ్, ఆయాపార్టీల కార్యాలయాలయందు పార్టీ అధ్యక్షులు, సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక సర్పంచ్‌లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజనసంఘాలనాయకులు, మహిళా సంఘాల ప్రతినిథులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కృష్ణనగర్ కాలనీలో...**

**జవహర్‌నగర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
జవహర్‌నగర్ పరిధిలోని బీజేఆర్‌నగర్ కృష్ణనగర్ కాలనీలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు ఎద్దుల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి వందేమాతరంగీతాన్ని ఆలపించారు. గౌరవ అధ్యక్షుడు జింక నాగులుముదిరాజ్‌తో పాటు మాజీకార్పొరేటర్ పల్లపు రవి, మాజీ ఎంపిటీసి బొబ్బిలి మంజుల, కమిటీసభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.
స్థానిక సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సదరన్ రీజియన్ ఐజీపీ ఎ.శ్రీనివాస్ హజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యాక్రమంలో మార్చ్‌పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డీఐజీపీ డా.విర్రాజు, ప్రిన్సిపల్ డి.అపర్ణ, పద్మజ, డా.రాజకుమార్‌వర్మ, హరి శంకర్, హెచ్ఎం ఆశా జి.కుమార్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడలో...**

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్నిగ్రామాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రభుత్వకార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాలు, యువజనసంఘాల వద్ద జాతీయజెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యకక్రమంలో ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయాపార్టీల నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట మండలంలో...**

**కేశంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
కేశంపేట మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్ నరహరి, మహిళాసమైక్యభవనం తదితర కార్యాలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగానిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా కార్యాలకు సంబంధించిన సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పరిగి టౌన్‌లో...**

**పరిగి టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా పరిగి పట్టణంలోని మాజీ శాసనసభ్యులు నివాసం దగ్గర మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి పరిగి నియోజకవర్గప్రజలకు శుభాకాంక్షలుతెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు, మాజీ ఎంపీపీ అరవింద్ రావు, సీనియర్‌నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, మాజీసర్పంచ్‌లు, టిఆర్ఎస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో...**
పరిగి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పరశురాంరెడ్డి, సీనియర్‌నాయకులు పార్థసారథి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**దౌల్తాబాద్‌లో...**

**దౌల్తాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
దౌల్తాబాద్‌మండలం గోకఫస్లావాద్‌గ్రామంలోని ఫైనీయర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయజెండావిష్కరణతోపాటు, విద్యార్థులకవాతు(మార్చ్‌పాస్ట్),సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి ప్రసంగాలు వైభవంగా సాగాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీరేశం, డైరెక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు జగదీష్, రాజ్‌కమల్, శ్రీనివాస్, అబ్దుల్ రహమాన్, నర్సిములు, మహిళ ఉపాధ్యాయులు మోహన, శ్వేత, రాధిక, మంజుల, మాధవి, నజీమ, ఫేలీన ఫాఫీ, సానీయ, గోవిందమ్మ, అనిత, మహమూద, ఆసియా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్‌లో...**

**మొయినాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మొయినాబాద్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని ఆయాగ్రామాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వకార్యాలయాల వద్ద అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనంచేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గౌతమ్‌కుమార్ జెండాను ఎగురవేసారు. మున్సిపాలిటీలో, వార్డు ఆఫీస్, స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్, చిల్కూర్ తెలంగాణ ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలల్లో, పలు చోట్ల జాతీయజెండాను ఎగురవేశారు.

**తాండూర్‌లో...**

**తాండూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
తాండూర్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు యు.రమేశ్‌కుమార్ ఘనంగా జాతీయజెండాను ఆవిష్కరించారు. స్థానికపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో తాండూర్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం
కెవిసిఎస్‌లో...
తాండూరు పట్టణం పోట్లీ మహారాజ్ దేవాలయంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్, డైరెక్టర్లు మల్లేశం, వెంకటేశం, సతీషలతో కలిసి జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులచే గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

**మర్పల్లి మండలంలో...**

**మర్పల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**
మర్పల్లి మండలంలో స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల రెవెన్యూ కార్యాలయంపై తహసీల్దార్ చక్రపాణి, ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపిడిఓ శాంత, పోలీస్‌స్టేషన్‌పై ఎస్ఐ అబ్దుల్ రహవూఫ్, గ్రామపంచాయతీపై సర్పంచ్ రమేశ్వర్, సహకారసంఘంలో ఫస్సీయేద్దీన్, వివిధప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, వివిధగ్రామాల్లో సర్పంచ్‌లు, యువజననాయకులు, అంగన్‌వాడీ పాఠశాలల్లో జాతీయపతాకాలను ఎగరవేసారు.

**వినబడని వందేమాతరం గీతం:**
ఇటీవల కేంద్రప్రభుత్వం వందేమాతరం జాతీయగీతాన్ని ముందుగా ఆలపించాలని చట్టం తీసుకువచ్చినా, మండలంలో ఎక్కడా వందేమాతరగీతం వినపడలేదని కొందరు ఆరోపిస్తున్నారు.